ప్రజాశక్తి
గురువారం 28 డిసెంబర్ 2023 5
శ్రీ సత్యసాయి

పుట్టపర్తిలో ఎమ్మెల్యే నివాసం వద్ద అంగన్‌వాడీల ధర్నా

పెనుకొండ ఎమ్మెల్యే ఇంటి వద్ద బైటాయించి నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

ధర్మవరంలో ఎమ్మెల్యే ఇంటి వద్ద అంగన్‌వాడీల ఆందోళన

ఎమ్మెల్యేల ఇళ్లు ముట్టడి

◆ జిల్లాలో ఉధృతంగా అంగన్‌వాడీల సమ్మె
◆ అన్ని నియోజకవర్గాల్లోనూ నిరసన ర్యాలీలు
◆ ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్
◆ ప్రభుత్వం స్పందించేంత వరకూ పోరాటం

అంగన్‌వాడీలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ చేపట్టిన సమ్మె మరింత ఉధృతం అయ్యింది. వేతనాల పెంపుదల, గ్రాట్యూటీ అమలు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ సాధన కోసం చేపట్టిన సమ్మె బుధవారం నాటికి 16వ రోజుకు చేరుకుంది. ఆందోళనల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యేల నివాసాలు, కార్యాలయాలను బుధవారం నాడు ముట్టడించారు. పోలీసులు అడ్డుకున్నా వారిని ఎదిరించి ఎమ్మెల్యేల నివాసాల వద్ద నిరసన తెలిపారు.

ప్రజాశక్తి-జిల్లా యంత్రాంగం

◆ **పుట్టపర్తిలో** ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కార్యాలయం ముందర అంగన్వాడీలు ఆందోళన చేపట్టారు. దాదాపు మూడు గంటల పాటు రోడ్డుపై ఎండలోని బైఠాయించారు. పుట్టపర్తికి వెళ్లే రహదారిపై వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి కార్యాలయం నుంచి బయటికి వచ్చి అంగన్‌వాడీలతో మాట్లాడారు. చంద్రబాబు కంటే మా ప్రభుత్వంలోనే అంగన్‌వాడీలకు ఎక్కువ చేశామని ఎమ్మెల్యే చెప్పుకొచ్చే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్ కలుగజేసుకుని చంద్రబాబుతో పోల్చుకోకుండా మహిళా ప్రభుత్వం అని చెప్పుకునే జగన్మోహన్‌రెడ్డి అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించేలా చూడాలని ఎమ్మెల్యేకు తెలిపారు. ఎమ్మెల్యే స్పందిస్తూ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం సిఐటియు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బ్యాల్ల అంజి, అంగన్‌వాడీ ప్రాజెక్టు అధ్యక్షురాలు నాగమణి, సుజాతతోపాటు ఆరు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు, మినీ అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

◆ **పెనుకొండలో** ఎమ్మెల్యే శంకర నారాయణ ఇంటిని అంగన్‌వాడీలు ముట్టడించారు. తహశీల్దార్ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే శంకర్ నారాయణ ఇంటి వరకు అంగన్వాడీలు, సీఐటీయూ నాయకులు భారీ ర్యాలీ చేపట్టారు. ఎమ్మెల్యే ఇంటి గేట్‌కు తాళం వేయడంతో గేట్ ముందు బైటాయించి ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చేందుకు అంగన్‌వాడీలు ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అంగన్వాడీలు, పోలీసులకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. దాదాపు గంట సేపు ఎమ్మెల్యే ఇంటి ముందు బైటాయించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, మండల కార్యదర్శి బాబావలి, తిప్పన్న ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, ఎఐటియుసి డివిజన్ నాయకులు శ్రీరాములుతో పాటు నియోజకవర్గంలోని అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

◆ **కదిరి పట్టణంలో** ఎమ్మెల్యే పివి.సిద్ధారెడ్డి ఇంటిని అంగన్‌వాడీలు ముట్టడించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరం నుంచి అంగన్వాడీలు, సిఐటియు నాయకులు పెద్ద సంఖ్యలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని పట్టణ సిఐ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. దీంతో నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసుల చేత ఉద్యమాన్ని అణిచి వేయాలని చూస్తే మరింత సంఘటితంగా పోరాడుతామని అంగన్‌వాడీలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బడా సుబ్బిరెడ్డి, సిఐటియు నాయకులు జిఎల్.నరసింహులు, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాబున్నిషాతో పాటు పెద్ద సంఖ్యలో అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

◆ **ధర్మవరంలో** అగన్‌వాడీలు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నివాసం వద్ద ఆందోళన చేపట్టారు. సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు తహశీల్దార్ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే ఇంటి వరకు ర్యాలీ చేపట్టారు. అక్కడ బైటాయించి ధర్నా చేపట్టారు. ఎమ్మెల్యే స్పందించి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించేలా ముఖ్యమంత్రితో మాట్లాడాలని ఉమ్మడి జిల్లా శ్రామిక మహిళా నాయకురాలు దిల్షాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్నతో పాటు సిపిఎం, సిఐటియు నాయకులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

◆ **మడకశిరలో** ఎమ్మెల్యే తిప్పేస్వామి ఇంటిని అంగన్‌వాడీలు ముట్టడించారు. బస్టాండ్‌లో మానవహారం ఏర్పాటు చేసి అక్కడి నుంచి ర్యాలీగా ఆదిరెడ్డి పాలెంలోని ఎమ్మెల్యే తిప్పేస్వామి ఇంటిని ముట్టడించారు. ఈ సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్తున్న ఎమ్మెల్యే వాహనాన్ని అడ్డుకున్నారు. సమస్యలను పరిష్కరించేలా సిఎం జగన్మోహన్ రెడ్డితో మాట్లాడాలంటూ నినాదాలు చేశారు. ముఖ్యమంత్రితో సమస్యలపై మాట్లాడతానని ఎమ్మెల్యే చెప్పడంతో అంగన్‌వాడీలు ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు.

◆ **రాప్తాడు** ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి క్యాంప్ కార్యాలయాన్ని అంగన్‌వాడీలు ముట్టడించారు. అనంతపురంలోని రామ్‌నగర్ 80 అడ్డుగుల రోడ్డువద్ద ఉన్న ఆయన కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో పీఏకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర న్యూ కమిటీ కార్యదర్శి ఆర్‌వి.నాయుడు, సిఐటియు జిల్లా నాయకులు మన్నీల రామాంజినేయులు, శ్రీసత్యసాయి జిల్లా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి లింగన్నతో పాటు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

◆ **హిందూపురంలో** సిఐటియు ఆధ్వర్యంలో పెద్దఎత్తున అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇంటిని ముట్టడించారు. పట్టణంలో అంగన్‌వాడీలు భారీ ర్యాలీ నిర్వహించి బాలకృష్ణ నివాసం ఎదుట ఆందోళన చేపట్టారు. బాలకృష్ణ నివాసం వద్ద ఎవరూ లేకపోవడంతో ఇంటి ముందు బైఠాయించి 'బాలకష్ణ నోరు విప్పాలి..... తమ సమస్యలపై స్పందించాలి'.. అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జడ్పీ శ్రీనివాసులు, ఈఎస్.వెంకటేష్, నాయకులు సాంబశివ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి లావణ్యతో పాటు అంగన్‌వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కదిరిలో ఎమ్మెల్యే ఇంటి వద్దకు వెళ్లనీయకపోవడంతో రోడ్డుపై ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

మడకశిరలో ఎమ్మెల్యే వాహనాన్ని అడ్డుకుని అంగన్‌వాడీల నిరసన

రాప్తాడు ఎమ్మెల్యే ఇంటి వద్ద అంగన్‌వాడీల ఆందోళన

హిందూపురంలో ఎమ్మెల్యే బాలకృష్ణ నివాసం వద్ద నిరసన

మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

పోరు ఆగదు..!

◆ ప్రభుత్వం తక్షణం స్పందించాలి
◆ మోకాళ్లపై నిలబడి ఎస్‌ఎస్‌ఎ ఉద్యోగుల నిరసన
◆ 8వ రోజు కొనసాగిన సమ్మె

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మెపోరాటం ఆగదని ఎస్‌ఎస్‌ఎ ఉద్యోగులు స్పష్టం చేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపట్టిన సమ్మె బుధవారం 8వ రోజుకు చేరుకుంది. ఆర్డీవో కార్యాలయం వద్ద దీక్షా శిబిరంలో ఉద్యోగులు మోకాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు. అంతకుమునుపు గణేష్ కూడలి నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎస్‌ఎ ఉద్యోగులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే సమ్మెను మరింత ఉధతం చేస్తామని తెలిపారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఎస్‌ఎస్‌సి ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. హెచ్‌ఆర్ పాలసీని అమలు చేయాలని కోరారు. ఉద్యోగస్తులందరికీ ఎంటిఎస్ వర్తింపు చేయాలన్నారు. ఉద్యోగ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవ్ అమలు చేయాలన్నారు. ఈ సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎస్‌ఎస్‌ఎ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు పలువురు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం నాయకులు, శ్రీనివాసులు, వెంగమ నాయుడు, ఎర్రిస్వామి, సుధాకర, నరేష్ బ్రహ్మానందరెడ్డి, బాబు, చెన్నరాయుడు, సునీత, శకుంతల భాయి, సుభాషితమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

కదిరి ఎమ్మెల్యేకు సిఎం కార్యాలయం నుంచి పిలుపు..?

ప్రజాశక్తి - కదిరి అర్బన్

కదిరి ఎమ్మెల్యే సిద్ధారెడ్డికి ఏపీ సిఎంక్యాంప్ కార్యాలయం నుంచి పిలుపు వచ్చినట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో కొత్త వ్యక్తులకు వైసీపీ టికెట్లు కేటాయిస్తున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్న నేపథ్యంలో బుధవారం ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి స్థానిక ఎమ్మెల్యేలకు పిలుపు వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ పిలుపుతో కదిరి నియోజకవర్గానికి వైసిపి టికెట్ మైనార్టీ నాయకులకు దక్కే అవకాశముందన్న ఊహాగానాలు ఆపార్టీ నాయకుల్లో వినిపిస్తున్నాయి. నియోజకవర్గ ముఖ్య నాయకులతో చర్చించే అంశాన్ని కూడా రీజనల్ కోఆర్డినేటర్ విజయ్ సాయి రెడ్డికి అప్పగించినట్లు సమాచారం. రేపో, మాపో కదిరి వైసీపీ అభ్యర్థి పేరును అధిష్టానం ప్రకటించడం ఖాయమని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభల్లో జిల్లా ప్రతినిధులు

భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్‌ఎఫ్‌ఐ) రాష్ట్ర మహాసభలు కాకినాడలోని అంబేద్కర్ భవన్‌లో బుధవారం నాడు ప్రారంభం అయ్యాయి. ఈ మహాసభల్లో శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లాలో చేపట్టిన విద్యార్థి, విద్యారంగ సమస్యలపై పోరాటాలను మహాసభల గ్రూపు చర్చల్లో చర్చించారు.

రాష్ట్ర మహాసభల చర్చల్లో పాల్గొన్న సత్యసాయి జిల్లా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రతినిధులు

క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు : కలెక్టర్

ప్రజాశక్తి - కొత్తచెరువు

ప్రతిభగల క్రీడాకారులకు ఉద్యోగ భవిష్యత్తు అందించే దిశగా ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని కలెక్టర్ పి. అరుణ్ బాబు తెలిపారు. బుధవారం కొత్త చెరువు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కూడా కాసేపు క్రీడాకారులతో క్రికెట్ ఆడి వారిని ఉత్సాహపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల్లోని క్రీడా నైపుణ్యాలను వెలుగులోకి తెచ్చేలా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో క్రికెట్, వాలీబాల్ ,కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ లాంటి ఐదు క్రీడాంశాలలో మహిళలు, పురుషుల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారిని ఎంపిక చేసి వారి ప్రతిభకు పట్టం కట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులు సరైన దిశలో ప్రోత్సాహం లేక నిరుత్సాహం చెందకుండా ఆడదాం ఆంధ్ర ద్వారా గుర్తింపు పొందవచ్చునని కలెక్టర్ తెలిపారు. రాబోయే రోజుల్లో క్రీడల్లో రాణిస్తున్న యువతకు శిక్షణతో పాటు భవిష్యత్తు కాలంలో జట్టులలో కూడా ప్రాతినిధ్యం వహించే అవకాశం తప్పకుండా దక్కుతుందని జిల్లా కలెక్టర్ తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. క్రీడలతో ఆరోగ్యం మెరుగుపడుతుందని మానసిక వికాసం పెంపొందించు కోవచ్చునని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు నియోజవర్గ స్థాయి జిల్లా స్థాయి అలాగే రాష్ట్ర స్థాయి వరకు పోటీల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో భాగ్యరేఖ, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఉదయభాస్కర్, ఎంపీడీవో బారంసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీని ప్రారంభిస్తున్న కలెక్టర్

పారదర్శకంగా ఓటరు జాబితాపై విచారణ : డిఆర్‌ఒ

సమావేశంలో పాల్గొన్న అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

జిల్లాలో ప్రత్యేక ఓటర్ జాబితా సవరణకు సంబంధించిన ఫిర్యాదుల అంశాలపై పారదర్శకంగా విచారణ చేపడుతున్నామని డిఆర్ఒ కొండయ్య తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మ్ 6, 7, 8, 9 ఓటర్ నమోదులో మార్పులు చేర్పులు తొలగింపులకు సంబంధించిన వివరాలను సమావేశంలో వెల్లడించారు. నూతన ఓటర్ జాబితా ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం అమలు చేస్తామన్నారు. ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటున్నామన్నారు. జనవరిలో నూతన ఓటరు జాబితా విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ సబ్ కలెక్టర్ భరత్, రాష్ట్ర రీజనల్ ప్రాజెక్టు డైరెక్టర్ షేక్ జావిద్, రాజకీయ పార్టీల ప్రతినిధులు బిజెపి అమర దేవేంద్ర, కాంగ్రెస్ పుట్ల గంగాద్రి, టిడిపి రామాంజనేయులు, సిపిఎం పైపల్లి గంగాధర్, జనసేన బొగ్గరం శ్రీనివాసులు, ఆమ్ ఆద్మీ దండు నాగరాజు, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : తప్పులు లేని ఓటరు జాబితా తయారీకి చర్యలు తీసుకుంటున్నట్లు పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓటరు వెరిఫికేషన్ గురించి రాజకీయ నాయకులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనోహర్, లక్ష్మీనారాయణ, భక్తర్ సాబ్, రవికుమార్‌తో పాటు అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వాణిజ్య పంటగా 'నన్నారి' సాగు

ప్రజాశక్తి - ముదిగుబ్బ

ప్రతి ఏటా వేసవికాలంలో వేసవి తాపానికి, దాహార్తికి గురి అయ్యే ప్రజలకు ఊరటకల్పిస్తూ రాయలసీమ ప్రత్యేక చల్లని పానీయంగా నన్నారి ప్రసిద్ధి చెందింది. ఈ నన్నారి పంటను మండల పరిధిలో తొలిసారిగా చెంచువారి పల్లికి చెందిన ఇరువురు రైతులు వాణిజ్య పంటగా సాగు చేయడం అభినందనీయమని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ మేరకు సాగుచేసిన పంటను ఆయన బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. నల్లమల అడవులలో విస్తారంగా లభించే సుగంధి పాల చెట్టు వేర్లు నన్నారిగా చల్లని పానీయాల తయారీలో గుర్తింపు పొందాయని అన్నారు. గతంలో గిరిజనులు వీటిని సేకరించి వ్యాపారులకు విక్రయించే వారన్నారు. అడవులలో లభించే ఈ మొక్కను ప్రస్తుతం రైతులు వాణిజ్య పంటగా సాగు చేపట్టారని ఈ పంట సుమారు రెండున్నర సంవత్సరాల అనంతరం కోతకు వస్తుందని అన్నారు. ఎకరాకు రెండు నుండి మూడు టన్నుల వరకు దిగుబడి లభిస్తుందన్నారు. టన్ను ధర రూ. 2 లక్షల నుండి మూడు లక్షల రూపాయల వరకు రైతులకు లభిస్తుందన్నారు, వేసవిలో చల్లని పానీయాల విక్రయితదారుల నుండి వచ్చే డిమాండ్ మేరకు నన్నారి వేర్లు కిలో రూ. 800 వరకు చెల్లించి కొనుగోలు చేస్తారన్నారు. మన ప్రాంతవారణానికి ఈ పంట సరిపోతుందన్నారు. వీటి విత్తనాలను సేకరించి నర్సరీలలో మొక్కలుగా విక్రయిస్తారని రైతులు మదనపల్లి ప్రాంతం నుండి వీటిని సేకరించారని చెప్పారు. అడవి పంట నుండి వాణిజ్య పంటగా మారిన నన్నారి సాగువలన రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మీనరసింహ, రైతులు పాల్గొన్నారు.

ఆదాయం ఫుల్ .. సౌకర్యాలు నిల్...

ప్రజాశక్తి మడకశిర

మండల పరిధిలోని భక్తులపల్లి లక్ష్మీనరసింహస్వామి, ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. దీంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇతర రాష్ట్రాల నుండి బ్రహ్మోత్సవాలకు హాజరైన వారు కనీస సౌకర్యాలు లేక నానా పాట్లు పడ్డారు. దేవాదాయ శాఖ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో కనీస సౌకర్యాలు కరువై ప్రజలు నానా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. లక్షల రూపాయల్లో ఆదాయం వస్తున్నా కనీస సౌకర్యాలు కల్పించడంలో దేవాలయ శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేవలం బస్సు సర్వీసులను మాత్రమే అడపాదడపా తిప్పారే తప్ప ఆలయం వద్ద ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదని వాపోతున్నారు. కనీసం నీటి సౌకర్యం కూడా లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వ్యూహం సినిమాను అడ్డుకుంటాం

తనకల్లు : ప్రతిపక్షాల పార్టీల నాయకులను కించపరిచే విధంగా తీసిన వ్యూహం సినిమాను అడ్డుకుంటామని తనకల్లు మండల తెలుగు యువత అధ్యక్షుడు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ నాయకులను కించపరిచే విధంగా ముఖ్యంగా తెలుగుదేశం పార్టీని విమర్శిస్తూ నాయకులను కించపరిచే విధంగా రామ్ గోపాల్ వర్మ సినిమా తీస్తున్నాడని వీటిని ఆపకపోతే భవిష్యత్తులో ఇలాంటి సినిమాలు తీసిన రాంగోపాల్ వర్మ తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

ప్రభుత్వ భూమిని కాపాడండి

నంబులపూలకుంట : కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలని సిపిఎం రైతుసంఘం, సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపిఎం రైతు సంఘ నాయకుడు నాగిరెడ్డి, సిఐటియు నాయకులు నాగరాజు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక తహశీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధి మరిమికుప్పన్న పంచాయతీ పరిధిలో ఉండే జోకుల గ్రామం దగ్గర సర్వే నంబర్ 70.71లోని ప్రభుత్వ భూమిని అధికార పార్టీ నాయకులు కబ్జా చేసి ఇతరులకు విక్రయించడానికి ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదు చేశారు. మరోసారి నాయకుడు శ్రీనివాసులు స్వీకరించి కూడా కబ్జా చేశారన్నారు.అధికారులు స్పందించి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు.

రోగులకు బ్రెడ్లు పంపిణీ

తనకల్లు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో హాస్పటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యుడు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్లు, పాలు పండ్లు, కార్మికులకు స్వెట్టర్లను పంపిణీ చేశారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎంజి. రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వినోద్ కుమార్ తెలిపారు. అనంతరం తనకల్లు పంచాయతీ కార్యాలయంలో స్వీపర్లు, బాలసముద్రం గ్రామ సచివాలయం లో పనిచేస్తున్న స్వీపర్లకు, మహిళలు, వృద్ధులకు స్వెట్టర్లు, దుప్పట్లు అందజేశారు. కదిరి మాధవ గురుకులంలో అనాథ బాలురులతో కేక్ కట్ చేయించి, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమరసింహ రెడ్డి, ఎంపీటీసీ అమర్, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

29న మున్సిపల్‌మీట్

ధర్మవరం టౌన్ : పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో ఈనెల 29న పురపాలక సంఘ ప్రత్యేక బడ్జెట్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు. మున్సిపల్ ఛైర్పర్సన్ కాచర్ల లక్ష్మి అధ్యక్షత జరిగే ఈ సమావేశానికి కౌన్సిలర్లు, ఆయా శాఖల అధికారులు, సభ్యులు హాజరుకావాలని ఆయన కోరారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

ఓబులదేవరచెరువు : మండలంలోని గాజుకుంటపల్లి కి చెందిన రైతు గొల్లపల్లి భాస్కర్ రెడ్డి ఆరు నెలల క్రితం గుండెపోటుతో మృతిచెందాడు. ఆసమయంలో ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్న కొత్తకోట సోమశేఖర్ రెడ్డి, చక్రధర్ రెడ్డిల మతని కుటుంబాన్ని పరామర్శించి తన వంతుగా సాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు మృతుడు భాస్కర్ రెడ్డి కుమారుడు జశ్వంత్ 5వ తరగతి చదువుతున్న నేపథ్యంలో ఆ విద్యార్థి ఒక సంవత్సరం విద్యాభ్యాసానికి అయ్యే ఫీజును చెల్లించారు. దీంతో బాధితులు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ పై అవగాహన

పుట్టపర్తి రూరల్ : ఎలక్ట్రానిక్ ఓటింగ్ పై రాజకీయ పార్టీలకు అవగాహన కార్యక్రమాన్ని పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. రెవెన్యూ డివిజనల్ అధికారి భాగ్య రేఖ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పొందిన రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నాయకులకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ద్వారా ఓటింగ్ ఎలా చేయాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ నరసింహులు, ఆయాపార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు .

ఉచిత కంటి వైద్యశిబిరం

కొత్తచెరువు : మండల పరిధిలోని ఐరగంపల్లి వంగంపల్లి గ్రామాలలో బుధవారం పి ఆర్ & ఎస్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సత్యసాయి ఐటీసీ భక్తులు మోనిక అన్న ముల్లన్ ఆసాహిక స్పిప్స్ కింగ్ సహకారంతో కంటి వైద్య నిపుణులు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. 16 మందికి మందులు పంపిణీ చేశారు. ఆపరేషన్లకు ఎంపికైన వారిని బెంగళూరు ఆసుపత్రిలో కంటి చికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరాన్ని డిస్ట్రిక్ ప్రోగ్రాం డైరెక్టర్ అనురాధ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌డిఎస్ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, ఐరగంపల్లి సర్పంచి నాగలక్ష్మి శ్రీనివాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూముల పరిశీలన

కొత్తచెరువు : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో స్ట్రాంగ్‌రూముల కోసం కొత్త చెరువులోని పెనుగొండ రోడ్డు వైపున్న శ్రీ చైతన్య కళాశాల గదులను జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో భాగ్యరేఖ, ఇన్‌ఛార్జి తహశీల్దార్ స్వాతి, ఎంపీడీవో బాలాజీ సాబ్, కళాశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం

తలుపుల : అభయ వికలాంగుల మండల సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఆర్డీటీ కార్యాలయం ఆవరణంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో 50 మందికి పైగా వైద్య సేవలు అందించారు. ప్రభుత్వ వైద్యాధికారి అల్తాఫ్ మరియు వైద్య సిబ్బంది రోగులకు, బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభయ వికలాంగుల సంఘం నాయకులు శ్రీరాములు, శ్రీనివాసులు, బాబ్జాన్, ఆర్డీటీ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రెండో రోజు కొనసాగిన నిరవధిక సమ్మె

హిందూపురంలో మున్సిపల్ కార్మికుల నిరసన

ధర్మవరంలో మోకాళ్లపై నిరసన

ప్రజాశక్తి హిందూపురం

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఇఎస్ వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలపై జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం మున్సిపల్ కార్మికులు పట్టణంలోని ఇందిరా పార్క్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, మున్సిపల్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జెడ్పీ. శ్రీనివాసులు, ఇఎస్ వెంకటేష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జగదీష్, సిఐటియు కోశాధికారి సాంబశివ మునిసిపల్ కార్మికుల సంఘం పట్టణ అధ్యక్షులు మల్లికార్జున, నాయకులు ఆనంద్, గురునాథ్, బాబయ్య, చంద్ర, రంగనాథ్, రామచంద్రతో పాటు పెద్ద ఎత్తున మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : తమ సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారానికి రెండో రోజుకు చేరుకుంది. ఈ మేరకు వారు మోకాళ్ల నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులందరినీ శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి న్యాయమైన తమ సమస్యలు పరిష్కరించాలని లేకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు తిరుపాలు, బాలకృష్ణ, జనార్ధన, రాజు, చంద్రప్ప, నరసింహులు, రమణ, రామాంజి, సూరి, సిఐటియు నాయకులు జిఎల్. నరసింహులు, ముస్తాక్, రామ్మోహన్, రైతు సంఘం నాయకులు బి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్ : జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిఐటియు పట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర్ డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం ముందు చేపట్టిన కార్మికుల నిరవధిక సమ్మె రెండో రోజు కొనసాగింది. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. వీరి సమ్మెకు టిడిపి, జనసేన నాయకులు మద్దతు పలికారు.

ధర్మవరం టౌన్ : తమసమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన మున్సిపల్ కార్మికుల సమ్మె బుధవారం రెండవ రోజు కొనసాగింది. ఈ సమ్మెలో భాగంగా కార్మికులు మోకాళ్లపై నిలబడి నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికసంఘం గౌరవసలహాదారులు పెద్దక్క, వెంకటేశులు, సెక్రటరీ చెన్నకేశవులు, కోశాధికారి లక్ష్మీ ఓబుళేశు, ఉపాధ్యక్షులు ప్రసాద్, జాయింట్ సెక్రటరీ ముకుందా తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : తమ సమస్యలు పరిష్కరించాలని డిమండ్ చేస్తూ పట్టణంలో రెండు రోజుల నుంచి చేపట్టిన మున్సిపల్ కార్మికుల సమ్మెకు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత గాలికి వదిలేశారని విమర్శించారు. వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, పట్టణ అధ్యక్షులు మనోహర్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు భక్తర్, సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి, కల్లప్ప, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

యువతలో ప్రతిభను వెలికితీసేందుకే 'ఆడుదాం ఆంధ్ర'

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

బౌలింగ్ చేస్తున్న ఎమ్మెల్యే తనయుడు సూర్యప్రతాప్‌రెడ్డి

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

యువత ప్రతిభను వెలికితీసేందుకే ఆడుదాం ఆంధ్ర క్రీడలను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం ఆడుదాం ఆంధ్ర క్రీడలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే కుమారుడు కేతిరెడ్డి సూర్యప్రతాప్‌రెడ్డి బౌలింగ్ చేయగా ఎమ్మెల్యే కేతిరెడ్డి బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ధర్మవరంలో క్రీడల అభివద్ధి కోసం క్రీడా మైదానాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ ఛైర్మన్లు వేముల జయరామిరెడ్డి, షంషాద్ బేగం, కమిషనర్ బండి శేషన్న, వైసిపిపట్టణాధ్యక్షులు కోటిరెడ్డి బాలిరెడ్డి, నీలూరిప్రకాష్, సచివాలయాల కన్వీనర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, కౌన్సిలర్లు భాగ్యలక్ష్మి, పెనుజూరు నాగరాజు, గోరకాటి పురుషోత్తంరెడ్డి, కడప రంగస్వామి, బ్రహ్మయ్య, గజ్జల శివ, రమాదేవి, కత్తె ఆదిలక్ష్మి, మారుతి, బాలం ఓబులమ్మ. మేడాపురం వెంకటేష్, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, నాయకులు చాంద్‌బాషా, కాచర్ల అంజి, ఈశ్వర్‌రెడ్డి, తోపుదుర్తి వెంకట్రాముడు, భాస్కర్‌రెడ్డి, కత్తె పెద్దన్న, కాలంగి శీన, చింతా భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ ఏఈలు హరీష్, ప్రతాప్, కళావతి, శిరీష. ఎంఇఒ గోపాల్‌నాయక్, మున్సిపల్ మేనేజర్ ఆనంద కుమార్, డీఈలు ప్రకాష్, వీరేష్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం : మండల పరిధిలోని వలస గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలను నిర్వహించారు. ఈ పోటీలను స్థానిక ఎంపీడీవో మునిస్వామి బుధవారం తిలకించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నాగవేణి హితేంద్ర, పంచాయతీ కార్యదర్శి వీరన్న, వెల్ఫేర్ అసిస్టెంట్ శివరాజ్ వెంకటరమణ, ఎంపీటీసీ లక్ష్మీదేవి, ఎంఎల్‌హెచ్‌పిహెచ్‌పి తేజవతి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్ : ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని మండల పరిధిలోని జగరాజు పల్లి ఆదర్శ పాఠశాలలో అధికారులు నాయకులు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా క్రీడాకారులతో జాతీయ పతాకాన్ని ఆవిష్కరింపజేసి క్రీడా ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమణారెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మీ నరసమ్మ, ఎంపిడివో నాగేశ్వర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రాము, మండల అగ్రి అడ్వైజర్ ఛైర్మన్ సూర్యనారాయణ రెడ్డి , కప్పలబండ సర్పంచి చిన్న పెద్దన్న, పాఠశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ గురునాథ, స్కూల్ కమిటీ ఛైర్మన్ నరసింహారెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేతో రైతులకు ఉపయోగం : కలెక్టర్

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వే వల్ల శాశ్వత భూ హక్కు, భూముల సరిహద్దుల గుర్తింపు, చుక్కల భూముల నిషేధిత చర్యలు తదితర సమస్యలను పరిష్కారం అవుతాయని, రైతులకు ఇవి ఎంతో ఉపయోగమని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో సర్వే డేటా ప్రాసెసింగ్ సెంటర్ ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఒ కొండయ్య, ఆర్డీవో భాగ్యరేఖ, సర్వే ఏడీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రీ సర్వే ద్వారా రెవెన్యూ వ్యవస్థలో పెను మార్పులు తీసుకువచ్చిందని తెలిపారు. ముఖ్యంగా రీ సర్వేలో డీకేటి పట్టాలు, లంక భూముల వివరాలు, శ్మశానాలకు భూ కేటాయింపు, ఇనాం భూముల పై ఆంక్షలు, భూమి కొనుగోలు పథకం వివరాలు తదితర రెవెన్యూ సమస్యలు అన్నిటిని పరిష్కారం చేయడానికి అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం జిల్లాలో భూముల రీ సర్వే ప్రక్రియ వేగవంతంగా చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్వే ఇన్స్‌పెక్టర్ కృపాకర్, డిఐ అంజలీదేవి, రొద్దం సర్వేయర్ మొయినుద్దీన్, గోరంట్ల సర్వేయర్ తాతయ్య, తదితరులు పాల్గొన్నారు.

డేటా ప్రాసెసింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్

యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

యుటిఎఫ్ రూపొందించిన 2024 డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిఇఒ మీనాక్షి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి సుధాకర్, ఎంఇఒ గోపాల్‌నాయక్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు భూతన్న, సహాధ్యక్షులు జీహెచ్. బాబు, కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు తాహీర్‌వలి, శివశంకర్, లక్ష్మీనారాయణ, నరేశ్, జిల్లా ఆడిట్ కన్వీనర్ మహంతేశ్వర్, సభ్యులు రామకృష్ణ నాయక్, ఆజాంబాషా,మున్సిపల్ సబ్ కమిటీ కన్వీనర్ బిల్లేరామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో, తదితరులు

ఘనంగా జ్యోతుల ఉత్సవం

మడకశిర : మండల పరిధిలోనిఆంజనేయస్వామి, భక్తరపల్లి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం ఘనంగా జ్యోతుల ఉత్సవం నిర్వహించారు. దాదాపు 10 కిలోమీటర్ల నుండి భక్తులు హారతులు మోస్తూ మొక్కుబడులు తీర్చుకున్నారు. ప్రతి ఏటా జరిగే ఈ ఉత్సవాలకు కర్నాటక, తమిళనాడు ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు.

ఏర్పాట్లను పరిశీలించిన వేణురెడ్డి

ప్రజాశక్తి - హిందూపురం

పట్టణంలోని పరిగి రోడ్డులో జనవరి 3, 4 వ తేదీలలో నిర్వహిస్తున్న ఇస్తిమా నిర్వహణకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని వైసిపి నేత వేణు రెడ్డి అన్నారు. ఇస్తే మా జరుగుతున్న ప్రాంతాన్ని జామియా మసీదు కమిటీ, ముస్లిం మైనారిటీ మత పెద్దలతో కలిసి ఆయన బుధవారం పరిశీలించారు. ఇస్తేమా జరుగుతున్న ప్రాంతంలో విద్యుత్ సౌకర్యంతో పాటు నీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ మత పెద్దలు, మైనార్టీ యువకులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగుల ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలి : యుటిఎఫ్

మడకశిరలో యుటిఎఫ్ నాయకుల నిరసన


ధర్మవరంలో వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - మడకశిర

ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు భూతన్న, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.ఎన్. మాలింగప్ప, వై. జోగప్ప, గుడిబండ మండల అధ్యక్షులు డి. నరసింహప్ప, నరసింహమూర్తి, బి. ఈశ్వర్, పి. ఓబన్న, వెంకటరమణ, సూర్య ప్రకాష్, సురేష్, సుదర్శన్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు వెంటనే విడుదల చేయాలనీ యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు బుధవారం కదిరి తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి డి. శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి తాహెర్ వలి, మధుసూదన, భార్గవ, జబివుల్లా, కిషోర్, ఫయాజ్, బ్రహ్మేంద్ర, రవి వర్ధన్ రెడ్డి, నజీర్‌బాషా, ఆజం భాష, రియాజ్, రాంప్రసాద్ నాయక్, ఖాజా మొహిదీన్, రమణ నాయక్, చైతన్య, సునీల్ కుమార్, వెంగమ నాయుడు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : ప్రతినెలా 1వతేదీన వేతనాలు చెల్లించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ధర్మవరం జోన్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా శెట్టిపి జయచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతినెల 1వతేదీన జీతాలు చెల్లించాలని, పెండింగ్లో ఉన్న అన్నిరకాల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం తమ డిమాండ్లతోకూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ యుగేశ్వరీదేవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ధర్మవరం జోన్ నాయకులు రామకృష్ణనాయక్, ఆంజనేయులు, హరికృష్ణ, గోపాల్‌రెడ్డి, సకలచంద్రశేఖర్, పెద్దకోట్ల సురేశ్, హరిశంకర్, రవిశేఖర్, ఆదిశేషు, ఆంజనేయులు, బాలాజీ పాల్గొన్నారు.

పెనుకొండ : ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు దాదాపు 18 వేల కోట్ల రూపాయల ఆర్థిక బకాయిలు చెల్లించలేదన్నారు. వెంటనే వీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేష్, నారాయణ స్వామి, హసీనా బేగం, క్రిష్ణా నాయక్, రమేష్, ఉపేంద్ర, గంగాధర్, మారుతీ, రవీంద్రనాథ్, రామాంజినేయులు, నరసింహుడు, ఆదిజినేష్, గోవిందప్ప, రాధమణి వెంకటేష్, ప్రభాకర్ నాగేంద్ర, జె.నరేష్, బాషా, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

మండల పరిధిలోని నిడిమామిడి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. మరో ఇద్దరు తీవ్ర గాయాలపాలయ్యారు.కొట్లపల్లి గ్రామానికి చెందిన కూలీలు తరచూ వ్యవసాయ పనులకు కొత్తచెరువు మండలం ఎర్ర పల్లి గ్రామానికి వెళుతుంటారు. ఇదే క్రమంలో బుధవారం సాయంత్రం పనులు ముగించుకుని కొట్లపల్లికి ఆటోలో తిరిగి వస్తున్న వారిని నిడిమామిడి సమీపంలోని బోడిదిన్న దగ్గర వెనక వైపు నుండి అతివేగంగా వచ్చిన ద్విచక్రవాహనం వీరి ఆటోను వెనుకనుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో కొట్లపల్లికి చెందిన వ్యవసాయ కూలీ రాములమ్మ అక్కడికక్కడే మృతిచెందింది. ఆమె పక్కన కూర్చున్న చిన్న గంగమ్మకు, మరో మహిళ లక్ష్మక్కకు గాయాలయ్యాయి. ద్విచక్ర వాహనంతో ఢీకొట్టిన వ్యక్తి కొట్లపల్లి గ్రామానికి చెందిన పాముల గోపాల్‌గా గుర్తించారు. మద్యం సేవించి ద్విచక్ర వాహనంలో అతివేగంగా నడపడంతోనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. క్షతగాత్రులను పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పుట్టపర్తి రూరల్ పోలీసులు తెలిపారు.

మరో ప్రమాదంలో యువకుడికి గాయాలు

బత్తలపల్లి : మండల కేంద్రంలోని ధర్మవరం రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలు అయ్యాయి. బుధవారం సాయంకాలం బత్తలపల్లికి చెందిన షేక్ మహబూబ్ బాషా ధర్మవరం వైపు నుండి ద్విచక్ర వాహనంలో బత్తలపల్లికి వస్తుండగా బత్తలపల్లి నుండి ధర్మవరం వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో బత్తలపల్లికి చెందిన ఎలక్ట్రీషియన్ పని చేసుకునే మహబూబ్‌బాషాకు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రుడిని మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు బత్తలపల్లి పోలీసులు తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

ధర్మవరం టౌన్ : ఇటీవల సలార్ సినిమా రిలీజ్ సందర్భంగా ధర్మవరంలోని థియేటర్లో ప్రభాస్ అభిమాని మామిళ్లపల్లికి చెందిన బాలరాజు ఫ్లెక్సీ కడుతుండగా విద్యుత్ షాక్‌తో మృతిచెందాడు. విషయాన్ని ధర్మవరం ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు సినీనటులు ప్రభాస్ పిఎ రామకృష్ణతో చర్చించారు. అనంతరం మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా మృతుడి భార్య బ్యాంకు ఖాతాలోకి రెండు లక్షల రూపాయలు జమ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు శివకృష్ణ, వాల్మీకి సురేష్, అశు, ఆది తదితరులు పాల్గొన్నారు.

కొలతల యంత్రాలకు ముద్రలు తప్పనిసరి

ఓబుల దేవర చెరువు : వ్యాపారులు వారు కొలతలు వేసే యంత్రాలకు తప్ప సరిగా ముద్రలు వేయించాలని, లేనిపక్షంలో చట్టరీత్యా చర్యలు తప్పవని లీగల్ మెట్రాలజీ ఇన్స్‌పెక్టర్ ఎం. మహమ్మద్ గౌస్ హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం మండలంలోని అన్ని ప్రభుత్వ చౌక డిపోలకు సంబంధించిన యంత్రాలకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ముద్రలు వేయించారు. వ్యాపారులు కూడా తప్పనిసరిగా లీగల్ మెట్రోలజి అధికారులచే స్కేళ్లకు ముద్రలు వేయించాలన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

బత్తలపల్లి : గ్రామాల్లో అర్హులైనవారందరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తామని ఎంపీడీవో సాయిమనోహర్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని సంజీవపురం, ఈదుల ముష్టూరు గ్రామ సచివాలయాల ఆవరణంలో ఆయాగ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో 'వికసిత్ భారత్ సంకల్పయాత్ర' కార్యక్రమంలో భాగంగా గ్రామసభలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి దివాకర్, సిహెచ్ రాజశేఖర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వరలక్ష్మి, ఏపీఎం సుదర్శనరాజు, ఏఓ ఓబిరెడ్డి, ఐసీడీఎస్ సూపర్వైజర్ చంద్రమ్మ, వైసిపి నాయకులు కమతం ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే ప్రజా సంక్షేమం : పల్లె

బుక్కపట్నం : రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం టిడిపితోనే సాధ్యమవుతుందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రకటించిన మినీ మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, టౌన్ కన్వీనర్ వెంకటరాముడు, మాజీ సర్పంచి సాకే యశోద, నాయకులు బాలు, లావణ్య గౌడ్ సయ్యద్ భాష, జనసేన టౌన్ కన్వీనర్ దాసరి శ్రీనివాసులు, టిఎన్ఎస్ఎఫ్ శ్రీనివాసులు, తెలుగు యువత సుధీర్ , సతీష్ కుమార్, మంజునాథ్, బుచ్చయ్య గారి పల్లి చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న పల్లె, తదితరులు

పుట్టపర్తి క్రైమ్ : రాష్ట్రాభివృద్ధి టిడిపితోనే సాధ్యమని ఆపార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మూడవ వార్డులో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టిడిపి ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బేకరీ నాయుడు, శ్రీరాములు, జనసేన జిల్లా పార్టీ నాయకులు అబ్దుల్లా, తిరుపతేంద్ర, శ్రీరాములు, రాము, పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

నమ్మకద్రోహి జగన్ : బికె

పెనుకొండ : సిఎం జగన్మోహన్ రెడ్డి నమ్మక ద్రోహి అని టీడీపీ జిల్లా అధ్యక్షులు బికె. పార్థసారథి ఆరోపించారు. ఈ మేరకు ఆయన బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో మాట్లాడుతూ వాడుకుని వదిలేయడం జగన్ రెడ్డి నైజం అన్నారు.తన సొంత ప్రయోజనం కోసం ఎవరినైనా బలిపెట్టడం ఆయన లక్షణమని అన్నారు. ఓట్లేసి గెలిపించిన పులివెందుల ప్రజలకు నమ్మకద్రోహం చేశారన్నారు.

ఉచిత వైద్యశిబిరం

హిందూపురం : పురపాలక సంఘ పరిధిలోని సడ్లపల్లిలో వాసవ్య మహిళా మండలి విప్రో కేర్ సహకారంతో కుశాల్ హెల్త్ కేర్ క్లినిక్ వైద్యులు ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. వైద్య శిబిరంలో 76 మంది రోగులను పరీక్షించి అవసరమైన వారికి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యాక్రమంలో డాక్టర్ గౌతమి, పంచాయతీ సెక్రటరీ దుర్గ, వాలంటీర్ భార్గవి, కుశాల్ ప్రాజెక్టు రంగయ్య, కృష్ణవేణి, రాధమ్మ, శిరీష, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

గిరిజన హక్కుల పరిరక్షణకు కృషి

ముదిగుబ్బ : అన్ని రంగాలలో వెనుకబడ్డ గిరిజనుల సమగ్ర అభివృద్ధి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, అలాగే ఏడో తేదీన విజయవాడలో నిర్వహించే గిరిజన శంఖారావం కార్యక్రమానికి గిరిజనులందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని జెడ్పిటిసి తిరుమల సేవే నాయక్ కోరారు. గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని ప్రభుత్వం పలు సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. జనవరి ఏడవ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే గిరిజన శంఖారావం విజయవంతం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా గల గిరిజనులందరూ హాజరుకావాలని కోరారు, అనంతరం శంఖారావానికి సంబందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిపిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మల్లికార్జున నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు నాయక్, రాయలసీమ జిల్లాల అధ్యక్షులు భాస్కర్ నాయక్, సుమతి భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో అందరికీ ఆధార్‌కార్డులు : కలెక్టర్

పుట్టపర్తి క్రైమ్ : జిల్లాలో ఆధార్ లేని పౌరులు, చిన్నారులు ఉండకూడదని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ సబ్ కలెక్టర్ భరత్, డిఆర్ఒ కొండయ్య, అదనపు ఎస్పీ విష్ణు, రాష్ట్ర రీజినల్ ప్రాజెక్టు డైరెక్టర్ షేక్ జాహిద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సచివాలయ, విద్యా వైద్య ఆరోగ్యశాఖ, అంగన్వాడి కేంద్రాల్లో ఆధార్ నమోదుపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. 5 సంవత్సరాల నుండి 7 సంవత్సరాల పిల్లల వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. గ్రామ వార్డు సచివాలయ పరిధిలో ఆధార్ క్యాంపులు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు భాగ్యరేఖ, వంశీకృష్ణ, ధర్మవరం ఆర్డీవో సురేష్ రెడ్డి, డిఇఒ మీనాక్షి, కృష్ణారెడ్డి, డిఎం హెచ్ఒ ఎస్వీ కష్ణారెడ్డి, ఐసిడిఎస్ పీడీ లలిత కుమారి, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి శివారెడ్డి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.